


# మైత్రి

తెలుగు దినపత్రిక

MYTHRI TELUGU DAILY



విలేకరులు కావలెను

మైత్రి డిజిటల్ మీడియా

పత్రిక నందు

పనిచేయుటకు ఆసక్తి

కలవారు కావలెను

CONTACT=8500888588



పబ్లిష్ ఏపీ& తెలంగాణ | సంపుటి-01 | సంచిక-54 | శుక్రవారం. నవంబర్ 14 | ఎడిటర్: పోకూరి మురళీకృష్ణ రెడ్డి


## ఇకపై పోలీసులు ఎవర్ని అరెస్టు చేసిన...



### లికిత పూర్వకంగా కారణం తెలపాల్సిందే..! సుప్రీంకోర్టు సంచలన తీర్పు

అరెస్టు అయిన నిందితుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించే దిశగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలనాత్మక తీర్పును వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం.. ఎలాంటి నేరం కింద అరెస్టు చేసినా సరే, ఎలాంటి మినహాయింపులు లేకుండా అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా, నిందితుడికి అర్థమయ్యే భాషలోనే తెలియజేయాలని స్పష్టం చేసింది.

రాజ్యాంగంలోని అధికరణం 22(1) ప్రకారం.. అరెస్టు చేసిన వ్యక్తికి అరెస్టు కారణాలు సాధ్యమైనంత త్వరగా తెలియజేయాలనే అంశాన్ని ఈ తీర్పు బలంగా సమర్థించింది.

జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ 52 పేజీల తీర్పులో.. "ఇది ఏదో లాంఛనప్రాయంగా పాటించాల్సిన విధానం కాదు. ఇది పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక రక్షణ" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా తనను ఎందుకు అరెస్టు చేశారో, తనపై మోపిన నేరారోపణల స్వభావం ఏమిటో నిందితుడికి తెలియాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది.

ఈ జ్ఞానం మాత్రమే నిందితుడు న్యాయ సహాయం కోసం ప్రయత్నించడానికి, తనపై వచ్చిన ఆరోపణలకు తగిన విధంగా ప్రతిస్పందించడానికి వీలు కల్పిస్తుంది.

*రిమాండ్‌కు 2 గంటల ముందు గడువు*

సాధారణంగా అరెస్టు సమయంలోనే లిఖితపూర్వక కారణాలు ఇవ్వడం తప్పనిసరి. అయితే ప్రత్యేక పరిస్థితుల కారణంగా అరెస్టు సమయంలో కారణాలు తెలియజేయడం సాధ్యం కాకపోతే.. వాటిని రిమాండ్ కోసం న్యాయమూర్తి ఎదుట నిందితుడిని హాజరు పరచడానికి కనీసం రెండు గంటల ముందుగానైనా లిఖిత పూర్వకంగా అందజేయాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

ఈ గడువును పాటించడంలో విఫలం అయితే.. ఆ అరెస్టును, నిందితుడి రిమాండ్‌ను చట్టవిరుద్ధ చర్యగా పరిగణించే అవకాశం ఉంటుందని పేర్కొంది.

ఈ తీర్పు ముంబయిలో 2024లో జరిగిన బీఎండబ్ల్యూ హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు మిహిర్ రాజేశ్ షా దాఖలు చేసిన అప్పీలుపై వెలువడింది. తన అరెస్టుకు గల కారణాలను రాతపూర్వకంగా ఇవ్వలేదనే కారణంపై షా తన అరెస్టు చట్టబద్ధతను సవాలు చేశారు.

సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ చారిత్రక తీర్పు అమలు కోసం, దీని ప్రతులను అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరళ్లకు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశించింది.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం




### 2025: ముందస్తు గుర్తింపు, జీవనశైలి మార్పులే కీలకం అంటున్నారు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

**నెల్లూరు (మైత్రి డిజిటల్ మీడియా) నవంబర్ 14**

ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం (World Diabetes Day) మధుమేహం పై అవగాహన పెంపు, ముందస్తు గుర్తింపు మరియు నివారణ చర్యల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది.
మధుమేహం ఇప్పుడు పెద్దవారికే కాకుండా యువతలో కూడా వేగంగా పెరుగుతోందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 20 ఏళ్ల లోపు 11 లక్షల మందికి పైగా పిల్లలు, యువకులు టైప్-1 మధుమేహంతో బాధపడుతున్నారు. అలాగే 15–19 ఏళ్ల వయసులో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం గత మూడు దశాబ్దాలలో రెండింతలు పెరిగింది.

నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్స్ బృందం డా " రవేంద్ర రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ పెంచల్ ప్రసాద్ డాక్టర్ సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ "మధుమేహం చిన్న వయసులోనే ఎక్కువగా కనిపించడం ఆందోళనకరం. ముందస్తు గుర్తింపు, క్రమమైన పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అనుసరించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చు" అని తెలిపారు.
మధుమేహానికి సూచించే ప్రధాన లక్షణాలు — అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన, బరువు తగ్గడం, అలసట, గాయాలు ఆలస్యంగా మానడం. అధిక బరువు, కుటుంబ చరిత్ర, రక్తపోటు లేదా వ్యాయామం లేకపోవడం వంటి ప్రమాదకర అంశాలు ఉన్నవారు క్రమం తప్పకుండా రక్త చక్కెర పరీక్ష చేయించుకోవాలి.

నివారణ మరియు నిర్వహణకు ముఖ్యమైన చర్యలు:

సమతుల్య ఆహారం – పిండి పదార్థాలు, కూరగాయలు, తేలిక ప్రోటీన్లతో కూడిన ఆహారం తీసుకోవాలి.
నిత్య వ్యాయామం – రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక వ్యాయామం చేయాలి.ధూమపానం, మద్యం మానేయాలి; ఒత్తిడి నియంత్రించాలి.
వైద్యుల సూచనల ప్రకారం మందులు, పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలి.

డాక్టర్స్ మాట్లాడుతూ "రోజువారీ చిన్న మార్పులు — ఉదాహరణకు వ్యాయామం పెంచడం, ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడం — రక్త చక్కెర నియంత్రణలో గణనీయమైన మెరుగుదల తీసుకువస్తాయి."మధుమేహం నివారణ సాధ్యమే అవగాహన, ముందస్తు చర్యలు, మరియు ఆరోగ్యకరమైన జీవనశైలితో అని అన్నారు

ఈ కార్యక్రమం లో మెడికవర్ హాస్పిటల్ డాక్టర్స్ . రవేంద్ర రెడ్డి MBBS, DNB
Sr. Consultant Physician& Diabetologist, డాక్టర్ P విజయ్ కుమార్ MBBS, MD,, డాక్టర్ K. పెంచల ప్రసాద్ MD, డాక్టర్ y. సుదర్శన్ రెడ్డి MBBS DNB,MCh (వాసక్యూలర్ సర్జన్,)మరియు మెడికల్ సూపెర్నడెంట్ Dr అభిషేక్ పాల్గొన్నారు

## తెలంగాణ కేబినెట్ ప్రక్షాళన కదిలిస్తే తేనేతుట్టేనే



మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14తెలంగాణ మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14

తెలంగాణ మంత్రిగా రాత్రికి రాత్రి అజహరుద్దీన్ తో ప్రమాణం చేయించిన తర్వాత చాలా మంది ఆశావహులు మా పరిస్థితి ఏమిటని కిందా మీద పడ్డారు. అందుకే వారందరికీ మరో బిస్కెట్ వేశారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికలు అయిపోయిన తరవాత కేబినెట్ ప్రక్షాళన చేస్తామని ముగ్గురు. నలుగుర్ని తొలగించి.. అన్ని పదవులు భర్తీ చేస్తామనేది ఆ బిస్కెట్ సారాంశం. చివరికి పీసీసీ చీఫ్ కూడా ఇదే నిజం అనుకుంటున్నారు. తాను కూడా మంత్రి పదవి రేసులో ఉన్నానని.. తనకు అలాంటి ఆలోచనలు లేవని బహిరంగంగా చెప్పడం ద్వారా బయట పెట్టుకున్నారు. కానీ కాంగ్రెస్ రాజకీయాలను చూస్తే.. ఇప్పుడల్లా కేబినెట్ జోలికి రారని అర్థం అయిపోతుంది.

ఆరు ఖాళీలుంటే ఏడాదిన్నర ఖాళీ పెట్టారు

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పన్నెండు మంత్రి పదవుల్నే భర్తీ చేశారు. మరో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో పనితీరును బట్టి భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు అయిపోయిన ఏడాది వరకూ భర్తీ చేయలేదు. తర్వాత భర్తీ చేసినా మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ముస్లిం మైనార్టీకి ఇవ్వలేదని జూబ్లిహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా గుర్తుకు వచ్చి అజహర్‌కు చాన్స్ ఇచ్చారు. ఇంకా రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అంటే..వాటిని అలా ఊరిస్తూనే ఉంచుతారు కానీ.. భర్తీ చేయరు. ఆ రెండు భర్తీ చేస్తే.. కాంగ్రెస్ లో అణుబాంబు పేలుతుంది. ఆ విషయం హైకమాండ్ కు బాగా తెలుసు.
విస్తరణ ఉంటే సుదర్శన్ రెడ్డికి కేబినెట్ హోదా ఇవ్వాల్సిన అవసరమే ఉండదు !

తెలంగాణలో రేవంత్ రెడ్డి తర్వాత కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవికి అర్హత ఉన్న లీడర్ ఎవరు అంటే.. బోధన్ సుదర్శన్ రెడ్డికే. సమీకరణాలు కూడా ఆయనకు కలసి వచ్చాయి. ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఆయనకు చాన్స్ ఇవ్వొచ్చు. కానీ ఇవ్వలేకపోయారు. రేవంత్ ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని గట్టిగా ప్రయత్నించారు. కానీ గ్రీన్ సిగ్నల్ రాలేదు. మిగిలిన రెండు పదవులు భర్తీ చేసే అవకాశం లేదు కాబట్టి.. ఆయనకు న్యాయం చేయడానికి కేబినెట్ హోదాతో సలహాదారు పదవి ఇచ్చారు. మంత్రుల స్థాయిలో ప్రోటోకాల్ ఉండేలా చూశారు. అన్ని శాఖలపై సమీక్షించే అధికారం కూడా ఇచ్చారు. ఇవన్నీ ఎందుకు మంత్రినే చేయవచ్చుగా అని కొందరు నిష్ఠూరమాడారు. అలాంటి చాన్స్ లేదు కాబట్టే ఈ పదవి ఇచ్చారు.

రచ్చ చేసుకోవడానికి సిద్ధంగా లేని హైకమాండ్

కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణ విషయంలో మొదటి నుంచి భిన్నంగా వ్యవహరిస్తోంది. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా కొంత మందిని ప్రోత్సహిస్తున్నారు. సీఎంపై విమర్శలు చేసిన వారిపై మౌనంగా ఉంటున్నారు. అది అలాంటి వారికి మరింత ప్రోత్సాహం వచ్చేలా చేస్తోంది. ఇప్పుడు చాలా మంది మంత్రి పదవుల రేసులో ఉన్నారు. పొరపాటున కదిలిస్తే వారంతా.. రచ్చ చేస్తారు. పదవులు రాని వాళ్లు పుట్టి ముంచుతారు. అందుకే ఇప్పుడల్లా మంత్రివర్గం జోలికి వెళ్లే అవకాశమే ఉండదని అనుకోవచ్చు.

మైత్రి
తెలుగు దినపత్రిక
MYTHRI TELUGU DAILY
శుక్రవారం, నవంబర్ 14

# నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా

## విరాజిల్లుతున్న సింహాచలంశ్రీవరాహాలక్ష్మీనృసింహస్వామివారిదేవస్థానం అందు



### వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14

ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా *శ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన.*

*స్వర్ణ పుష్పార్చన* లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చన అత్యంత వైభవంగా జరిగింది, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన , సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

సదా
స్వామివారి సేవలో
కార్య నిర్వహణాధికారిణి సింహాచలం దేవస్థానం

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం.

## దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.





**తెలంగాణ స్టేట్ బ్యూరో మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం ఖాయమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ పాలన సాగిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. ఉప ఎన్నికతో రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ తో ఉన్నారని నిరూపితం అవుతుందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పేట డివిజన్ సమతా కాలనీలో 4,5,6,7,8 వార్డులలో ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడానికి రాష్ట్రం ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు,నియోజకవర్గం ఇన్చార్జిలు, పార్టీ నాయకులు సమిష్టి కృషితో పనిచేయడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిపారు.ఇదే ఊపుతో రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి కొనసాగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.

# భయాందోళన కరంగా అంగన్వాడీ కేంద్రం



**బోగోలు మండలం మైత్రి డిజిటల్ మీడియా,నవంబర్ 14**

తాళ్లూరి గ్రామం అరుంధతి వాడ బోగోలు మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
తాళ్లూరి గ్రామం అరుంధతి వాడ లో ఉన్నటు వంటి అంగన్వాడీ కేంద్రం లో సుమారు 25 మంది పైన చిన్న పిల్లలు చదువు కుంటున్నారు
ఇక్కడ ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రం స్లాబ్ పై నుంచి పెచ్చులు రాలిపడుతున్నాయి కింద పిల్లలు కూర్చుని చదువుకుంటూ ఉంటారు
అలా ప్రమాదకర పరిస్థితి లో చిన్న ఉన్న స్కూల్ కి పిల్లల్ని పంపడానికి తల్లి దండ్రులు భయాందోలకు గురి అవుతున్నారు గ్రామం లో ఉన్నటువంటి ప్రజలు చాలా సార్లు ప్రభుత్వం దృష్టి ఊరిలో ఉన్నటువంటి నాయకులు తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది అంటూ మండి పడుతున్నారు కనీసం పిల్లలకు మరుగు దొడ్డులు కూడా లేవు

ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే తాళ్లూరి గ్రామం అరుంధతి వాడ లో అసలు అంగన్వాడీ కేంద్రం లేదు
గ్రామం లో ఉన్న ఒక చిన్న కమ్యూనిటీ హాల్ లో ఆది నిర్మించి చాలా కాలం అవుతుంది అందులో అంగన్వాడి స్కూల్ నడుపుతున్నారు ఆ కమ్యూనిటీ హాల్ ఎప్పుడూ స్లాబ్ పై పెచ్చుకులు వూడి పడుతూ ఉన్నాయి
అక్కడ చదువు కుంటున్న పిల్లలకు ఏ ఒక్కరికీ ఏమిజరిజన ప్రభుత్వమే దానికి కారణం
ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపడం లేదు
వీలైనంత త్వరగా ఈ యొక్క సమస్యను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని అని అరుంధతి వాడ గ్రామం లో ప్రజలు కోరుకుంటున్నారు

# నూతన వదు వరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**కొండగల్ మండల్[మైత్రి డిజిటల్] మీడియా నవంబర్ 14**

నేరడిగొండ మండల కేంద్రనికి చెందిన వాగ్దరి మాజీ సర్పంచ్ వెంకటరమణ కుమారుని వివాహం పోచ్చెర సాయి ఫంగ్షన్ హాల్ లో జరగగా వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు..!!

# నివాళులు అర్పించిన బి.ఆర్ ఎస్ .మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్, మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14**

వికారాబాద్ కు చెందిన రిటైర్డ్ ఇంజనీర్ *అరుణ్ కుమార్* మరణించడంతో వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

# నీరుగుంట యానాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పంతగాని



**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14**

పెనగలూరు మండలం, సింగనమల గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్ నీరుగుంట యానాదయ్య మరణించిన వార్త తెలిసి చలించిపోయి అంత్యక్రియలకు అందుబాటులో లేనందున
గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు గ్రామస్థులకు అన్ని వేళలా అందుబాటులో
ఉంటాం అని ధైర్యం చెప్పారు. నీరు గుంట యానాదయ్య మృదుస్వభావి మంచి మనిషి అందరిలో కలిసిపోయే స్వభావం కలిగిన వ్యక్తి అతను పార్టీకి ఎనలేని సేవలు చేశారని యానాదయ్యలేని లోటు మరెవరో తీర్చలేనిదని యానాదయ్యతో తనకున్న అనుబంధం ఎప్పటికీ మర్చిపోలేని అలాంటి మంచి మనిషి ఈరోజు మన మధ్యలో లేరని వినడానికి కూడా మనసు చలించిపోతుందని తెలుగుదేశం రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ర్యాలీని విజయవంతం చేసిన వైయస్సార్సీపి కార్యకర్తలకు పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు.



**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14**

మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు*

నిన్నటి రోజున రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోడూరు నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు నిర్వహించిన ర్యాలీకు ఒక్క పిలుపుతో ఐదు మండలాల నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన వైయస్సార్సీపీ కుటుంబసభ్యులకు,కార్యకర్తలకు, జడ్పిటిసి లకు, ఎంపీపీ లకు, సర్పంచులకు ఎంపీటీసీలకు వార్డు మెంబర్లకు,మండల కన్వీనర్లకు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు డైరెక్టర్లకు, నూతనంగా ఎన్నికైన పలు విభాగాల నియోజకవర్గాల మండలాల అధ్యక్షులకు,మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో ఏ కార్యక్రమం నిర్వహించిన మీ అందరి సహకారం ఇలాగే ఉండాలని ప్రతి ఒక్క కార్యకర్తకు, తను అండగా ఉంటానని తెలియజేసిన
వైయస్సార్సీపి రాష్ట్ర అధికార& కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్& మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు.

# ఎర్రచందనం ముఠాబిగుట్టు రట్టు

## ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్న కోడూర్ ఫారెస్ట్ అధికారులు



**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14**


రాజంపేట డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జగన్నాథ్ సింగ్ IFS సమాచారం మేరకు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు హెడ్ క్వార్టర్ కోడూరు రేంజ్ లోని కోడి వెంగమ్మ బావి సెక్షన్ లో అటవీ అధికారులు నవంబర్ 12వ తేదీన కూంబింగ్ నిర్వహించడంతో అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న అటవీ అధికారులకు సమీపంలో కొంతమంది తారసపడడంతో వెంటనే చాకచక్యంగా వ్యవహరించి వారిపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసివారి దగ్గర నుండి 10 ఎర్రచందనం దొంగలను స్వాధీన పరుచుకున్నారు వాటి బరువు సుమారు 291 కేజీలు ఉందని తెలియపరచారు వీటి విలువ ప్రభుత్వ ప్రకారం ఒక లక్ష రెండు వేల ఏడువందల ముప్పైఏనిమిది రూపాయలు గా చెప్పుకొచ్చారు.

ఈ కూంబింగ్ లో అరెస్టు చేసిన ముగ్గురూ వ్యక్తులు 1.నాగినేని చంద్ర, తండ్రి వెంకటయ్య 2. 0 నాగినేని శివ (దొంగ శివ) 3. నాగినేని సురేంద్ర తండ్రి వెంకటయ్య,వీరు ఓబులవారిపల్లె మండలం బుడుగుంట పల్లి పంచాయతీ కన్నెగుంట ఎస్టి కాలనీకి చెందినవారుగా గుర్తించి వేరు పై గతంలో కూడా ఎన్నో ఎర్రచందనం కేసులు ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా ఎర్రచందనంకి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు ఎవరైనా తెలియపరిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన బహుమతి ఇస్తామని చెప్పారు అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ మానవ పరిరక్షణ అనే ప్రతి ఒక్క వ్యక్తికి ఇది ఒక కర్తవ్యం అని కొనియాడారు. ఉన్నప్రాణి సంరక్షణ అడవుల రక్షణ మానవాళికి ఎంతో అవసరమని విలువైన అటవీ సంపదను పరిరక్షించు కోవడం మనందరి బాధ్యతని ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు ఎర్రచందనం ముఠా గుట్టు రట్టు చేస్తూ ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తూ ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటామని రైల్వే కోడూరు రేంజర్ పిఏ శ్యాంసుందర్ తెలిపారు. ముఖ్యంగా రాజంపేట డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జగన్నాథ్ సింగ్ IFS ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎంతో విలువైన ఎర్ర బంగారం కాపాడడానికి చాలా కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆయనకు రాబడిన ఇన్ఫర్మేషన్ ప్రకారం సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఎర్రచందనం స్మగ్లర్ల ఆట ఆట కట్టిస్తున్నాం అని వెల్లడించారు.ఈ కూంబింగ్ లో అటవీ సిబ్బంది అయినా కె.వి బావి సెక్షన్ ఆఫీసర్ ఎం మహేష్, కె.వి బావి సౌత్ బీట్ ఆఫీసర్ ఎం నాగేశ్వర నాయక్, కె.వి బావి నార్త్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం జనార్ధన్, మరియు బేస్ క్యాంప్, రేంజర్ స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మైత్రి
తెలుగు దినపత్రిక
MYTHRI TELUGU DAILY

శుక్రవారం, నవంబర్ 14

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ:



## వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు నియోజకవర్గం మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందుకు ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని రైల్వే కోడూర్ వైసీపీ సీనియర్ నేత మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. గురువారం రెడ్డివారిపల్లె పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణకు ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని ముఖ్యంగా మహిళల్లో చైతన్యవంతంగా తరలివస్తున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరము శ్రమిస్తున్నారని ఆయన ఆదేశానుసారం రైల్వే కోడూరులో సంతకాల సేకరణకు ఆదరణ లభిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాగేంద్ర, షఫీ, సుబ్బరామరాజు, ఆర్వి రమణ, బొంపల్లి నాగరాజా, మహేశ్వర్ రెడ్డి, దమ్ము రఘు, మనీ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి..

## దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ..

## వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం..



**వేములవాడ(మైత్రి డిజిటల్) మీడియా నవంబర్ 14**

వృత్తి ధర్మంలో భాగంగా ఈ నెల 12న నిర్మల్ కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయవాది పి.అనిల్ కుమార్ పై అక్కడి సీఐ కృష్ణ,ఎస్సైలు సంజీవ్,అశోక్ లు వారి సిబ్బంది న్యాయవాది విధులను అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడానికి ఖండిస్తూ, పోలీసుల దుశ్చర్యకు నిరసనగా గురువారం వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులందరం నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల గౌడ్,రేగుల దేవేందర్,పొత్తూరు అనిల్ కుమార్,విద్యాసాగర్ రావు పురుషోత్తం, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గోపికృష్ణ,వెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, బొజ్జ మహేందర్, మహిళ న్యాయవాదులు పద్మ ,అన్నపూర్ణ,పడిగెల.మమత,నయమా నాసారి, తదితరులున్నారు...

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి..

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి..

## హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..





**రాజన్న సిరిసిల్ల,[మైత్రి డిజిటల్] మీడియా నవంబర్ 14**


బాల్య వివాహాల రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన పేర్కొన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, అమలవుతున్న పథకాలు,బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు,ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాలు,బాల కార్మికుల కేసులు, వారి హక్కుల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలు,వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిదేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.బాల కార్మికుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలని,అనాథ పిల్లలు,ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో జాయిన్ చేయాలని సూచించారు.విద్యాలయాలు,హాస్టల్ లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్,సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై, 1098 హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.విద్యార్థులను విద్యా ద్వారా సామాజికంగా, ఆర్థికంగా రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు.అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించాలని, సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, చిల్డ్రన్ హోమ్ పనులు పూర్తి చేయిస్తామని, పిల్లల సంరక్షణ,వారి హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అంజయ్య,డీఆర్డీఓ శేషాద్రి,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీ వీహెచ్ఓ రవీందర్ రెడ్డి,డీఈఓ వినోద్ కుమార్,డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి,కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్,జీసీడీఓ పద్మజ ఆయా శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లోని ఆర్టీసీ బస్ భవన్ లో

## ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి సమావేశం అయిన తెలంగాణ

## జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





**తెలంగాణ స్టేట్ బ్యూరో మైత్రిడిజిటల్ మీడియా నవంబర్ 14**

- 2021 నుంచి ఇప్పటి వరకు చిన్న చిన్న కారణాలతో డిస్మిస్ చేసిన డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర కార్మికులు 1,300 మందిని డిస్మిస్ చేశారని వారందరికీ తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని కోరిన జాగృతి అధ్యక్షురాలు
- 
- 2021 నుంచి ఇప్పటి వరకు 1,300 మంది డ్రైవర్లు, కండక్టర్లను చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించారు
- వారిలో 491 మందిని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని గతంలోనే ఉత్తర్వులు ఇచ్చారు.. కానీ వారిని కూడా ఉద్యోగాల్లోకి తీసుకునే ఆలోచన లో సంస్థ లేనట్టుగా ఇప్పుడు సంస్థ ఎండీగారిని కలిసిన తర్వాత తెలిసింది
- వెంటనే 491 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి
- మిగతా కార్మికుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి
- ఆర్టీసీలో హైర్ బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు తీసుకుంటున్నారు.. వాటి డ్రైవర్లపై ఆర్టీసీకి నియంత్రణ ఉండటం లేదు
- హైర్, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లే నడిపించేలా చర్యలు తీసుకోవాలి.. ఆర్టీసీ డ్రైవర్లు శిక్షణ పొందిన వాళ్లు.. ప్రైవేటు డ్రైవర్ల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు..
- ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి.. అప్పుడే భద్రమైన ప్రయాణం ప్రజలకు, ఉద్యోగ భద్రత కార్మికులకు ఉంటుంది

# లక్ష్యాన్ని నిర్దేశించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగండి.

## జాగృతి యాత్రికులకు శ్రీసిటీ ఎండీ దిశానిర్దేశం.

**తిరుపతి జిల్లా సత్యవేడు [మైత్రి డిజిటల్ న్యూస్]నవంబర్ 14**







లక్ష్యాన్ని నిర్దేశించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న మీ కలలను సాకారం చేసుకోండంటూ జాగృతి యాత్రికులకు శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దిశానిర్దేశం చేశారు. జాగృతి యాత్ర దేశ వ్యాప్త పర్యటనలో భాగంగా బుధవారం 525 మంది యువ యాత్రికులు శ్రీసిటీ చేరుకున్నారు. వీరు రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ సన్నారెడ్డి బుధవారం రాత్రి శ్రీసిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సభ్యులతో సమావేశమై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

1990 దశకంలో అమెరికాలో మొదలైన తన పారిశ్రామిక ప్రయాణం భారతదేశంలో శ్రీసిటీగా ఎలా విస్తరించిందో వివరించారు. షెన్‌జెన్, జురాంగ్ వంటి ప్రపంచ స్థాయి పారిశ్రామిక నగరాల ప్రేరణతో "వర్క్, లివ్, లెర్న్, ప్లే" విధానంతో ప్రపంచ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దిన తీరును ప్రస్తావించారు.2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని ఒక ఎదురుదెబ్బగా అందరూ భావించారు. పునఃనిర్మాణానికి ఉత్ప్రేరకంగా శ్రీసిటీ స్పందించింది. సెజ్ గా మొదలైన ప్రస్థానం, పరిమాణక్రమంలో పలు మార్పులతో ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) తో పాటు, దేశీయ టారిఫ్ జోన్ (డీటీజెడ్), ఫ్రీ ట్రేడ్ వేర్‌హౌసింగ్ జోన్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ లుగా అభివృద్ధి చెందిందన్నారు. శ్రీసిటీ సమ్మతి-ఆధారిత భూసేకరణ నమూనాను హైలైట్ చేస్తూ, ఇది ఆదర్శవంతమైన నమూనాగా జాతీయ విధానాన్ని ప్రభావితం చేసిందని చెప్పారు.

నేడు 31 దేశాలకు చెందిన 240 కి పైగా కంపెనీలకు నిలయమైన శ్రీసిటీ, ₹44,500 కోట్ల పెట్టుబడులు, ₹51,500 కోట్ల ఎగుమతులు చేపట్టిందని వెల్లడించారు. 65,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించ గలిగామని, అందులో సగానికి పైగా మహిళలు ఉండడం పట్ల గర్వపడుతున్నామని తెలిపారు. శ్రీసిటీ స్థాపన నుంచే నైపుణ్య కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాల ద్వారా స్థానిక జీవనోపాధికి దోహదపడిన తీరుని వివరించారు. నమ్మకం, చిత్తశుద్ధి, స్థిరమైన ధోరణితో చిన్నగా మొదలుపెట్టి పెద్ద మార్పును సాధించవచ్చన్న సత్యానికి శ్రీసిటీ ఒక నమూనాగా పేర్కొన్నారు. చివరగా ప్రశ్నోత్తరాల సెషన్ లో సభ్యుల పలు సందేహాలను నివృత్తి చేశారు.

సమావేశం ప్రారంభంలో శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి జాగృతి యాత్ర బృందానికి సాదర ఆహ్వానం పలికారు. జాగృతి యాత్రి సీఓఓ చిన్మయ్ వాడ్నేటే ప్రశ్నోత్తరాల కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# రోడ్ల కోసం నిధులు మంజూరు చేయండి..

## రోడ్లు & భవనాలు శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ కు విజ్ఞప్తి

## చేసిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి .



**తెలంగాణ స్టేట్ బ్యూరో మైత్రి డిజిటల్ మీడియా నవంబర్ 14**


*దుబ్బాక నియోజకవర్గం లో రోడ్ల నిర్మాణం కోసం రూ. 175 కోట్లు మంజూరు చేయాలని రోడ్లు & భవనాలు శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ (ఐఏఎస్ ) కి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం లోని పలు రోడ్ల నిర్మాణం కోసం హైదరాబాద్ లో వికాస్ రాజ్ ని కలిసి రోడ్ల నిర్మాణం కోసం, నిధుల మంజూరు అవశ్యకతను వివరించారు*

* అలాగే దుబ్బాక మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ TK శ్రీదేవి(ఐఏఎస్) ని కలిసి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.
* గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 10 కోట్లు మంజూరు కాగా, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, వాటిని తిరిగి మంజూరు చేయాలని కోరారు.. పంట నమోదు కార్యక్రమంను పూర్తి చేయండి..
* ఇటీవల కొత్తగా పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయకపోవడం తో పంట అమ్మకాలు చేసుకోలేక పోతున్నారని వెంటనే పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ కమీషనర్ గోపి (ఐఏఎస్) కి ఫోన్లో వివరించారు.
* ఆన్లైన్ లో నమోదు కాకపోవడంతో రైతులు తమ పంట ధాన్యం ను అమ్మలేక పోతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.
* త్వరగా పూర్తి చేస్తామని ఆయన ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..

మైత్రి
తెలుగు దినపత్రిక
MYTHRI TELUGU DAILY

శుక్రవారం, నవంబర్ 14

# బాలల దినోత్సవం శుభాకాంక్షలు




**మైత్రి డిజిటల్ మీడియా బాలల దినోత్సవం శుభాకాంక్షలు**

భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటారు. భారతదేశపు మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు.

## బాలల దినోత్సవం ప్రాముఖ్యత

### చాచా నెహ్రూ:

పిల్లలపై నెహ్రూకి ఉన్న అపారమైన ప్రేమ కారణంగా పిల్లలు ఆయన్ని ముద్దుగా 'చాచా నెహ్రూ' అని పిలుచుకునేవారు.




### జాతి సంపద:

నెహ్రూ పిల్లలను దేశానికి భవిష్యత్తుగా, జాతి సంపదగా భావించారు.

## బాలల దినోత్సవ వేడుకలు

పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల్లో పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం వంటి పోటీలు పెట్టి బహుమతులు అందజేస్తారు.

పిల్లలు ఇష్టపడే చాక్లెట్లు, ఇతర బహుమతులను పంచిపెడతారు.

సంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి పిల్లలను ఉత్సాహపరుస్తారు.

## చరిత్ర

1964లో నెహ్రూ మరణానంతరం, ఆయన పిల్లల సంక్షేమానికి చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.







### బాలల సంక్షేమం:

పిల్లల హక్కులు, విద్య, సంక్షేమం గురించి అవగాహన కల్పించడమే బాలల దినోత్సవ ప్రధాన లక్ష్యం.





